**BOARD OF SECONDARY EDUCATION**
**ANDHRA PRADESH :: AMARAVATI**

**ప్రెస్ నోటు**

S.S.C పబ్లిక్ పరీక్షలు మార్చి–2026కు సంబంధించి పరీక్ష ఫీజుల వివరాలు బోర్డు విడుదల చేసిన ఫీజు నోటిఫికేషన్ ద్వారా ప్రకటించబడిన విషయం తెలిసిందే. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం సాధారణ (Regular) అభ్యర్థుల పరీక్ష ఫీజు రూ.125/- గా ఖరారు చేయబడింది. ఈ ఫీజును సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెల్లించవచ్చు. అదేవిధంగా విద్యార్థులు స్వయంగా కూడా ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లించుకునే సౌకర్యం ఉంది.

సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను UDISE+ లో తప్పనిసరిగా ధృవీకరించాలి. ఆ తర్వాతనే విద్యార్థులకు స్వయంగా ఫీజు చెల్లించే అవకాశం (Fee Payment Option) అందుబాటులోకి వస్తుంది. విద్యార్థులు స్వయంగా ఫీజు చెల్లించినట్లయితే, వారు ఆ చెల్లింపు విషయాన్ని సంబంధిత ప్రధానోపాధ్యాయులకు తప్పనిసరిగా తెలియజేయాలి.

ప్రభుత్వ నిర్ణయించిన ఫీజు కంటే అధిక మొత్తాన్ని వసూలు చేస్తున్నారని కొన్ని ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు మరియు కొన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై పలు ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రభుత్వ నిర్ణయించిన ఫీజును మించి అదనపు రుసుము ఏ విధంగానూ వసూలు చేయరాదు.

పాఠశాలలు అధిక ఫీజు డిమాండ్ చేసిన పక్షంలో, విద్యార్థులు Self Payment Provision ను ఉపయోగించి స్వయంగా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించవచ్చు. అదేవిధంగా, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను UDISE+ లో ధృవీకరించకుండా ఇబ్బందులు కలిగించినా, విద్యార్థులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.

**ఈ నేపథ్యంలో:**

- **నిర్దేశిత రుసుము కంటే అధికంగా వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలలపై కఠినమైన చర్యలు తీసుకొని, సంబంధిత పాఠశాలలకు పెనాల్టీలు విధించబడతాయి.**
- **అధిక ఫీజు వసూలు చేసే ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులపై అమలులో ఉన్న Rules ప్రకారం శిక్షాత్మక చర్యలు తీసుకోబడతాయి.**

ప్రభుత్వ నిర్ణయించిన ఫీజును మించి ఎవరైనా వసూలు చేసినట్లయితే వారు చట్టపరంగా మరియు నియమావళి ప్రకారంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇటువంటి అనధికార వసూళ్లు గమనించినపుడు విద్యార్థులు లేదా తల్లిదండ్రులు క్రింది అధికారులను సంప్రదించి ఫిర్యాదులు నమోదు చేయవచ్చు:

- మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (MEO)
- డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (DyEO)
- డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (DEO)
- రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (RJDSE)

ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారు.

డా॥ కే.వి. శ్రీనివాసులు రెడ్డి
డైరెక్టర్, గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్, ఆంధ్రప్రదేశ్

తేదీ: 02-12-2025

||Attested||

Deputy commissioner 2/12/25

2/12/25